రైలు పట్టాలపై పడి ఏయస్ఐ ఆత్మహత్య



విశాలాంధ్ర - కమలాపురం : రైలు పట్టాలపై పడి ఏయస్ఐ ఆత్మహత్య. చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. బుధవారం కమలా పురం-గంగయ్య పల్లె రైల్వే మార్గం సమీపంలో గల తప్పెట్ల బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై పడి ఏయస్ఐ నాగార్జున రెడ్డి (57) మృతి చెందినట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడు కమలాపురం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న నాగార్జున రెడ్డిగా గుర్తింపు మంగళవారం రాత్రి ముగించుకొని తెల్లవారుజామున వెళ్లి రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా సమాచారం. అనంతరం శవపరీక్ష నిమిత్తం మృతి దేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. నాగార్జున రెడ్డి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 04, జులై - 2024 | 8 పేజీలు

కొత్త నేర చట్టాలపై సమీక్ష జరగాలి

- కలెక్టరేట్ ఎదుట న్యాయవాదుల నిరసన
- కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు
- చర్చ లేకుండానే చట్టాలు చేయడం దారుణం
- ఇవి అనాగరిక చట్టాలంటూ నినాదాలు

విశాలాంధ్ర-రాయచోటి: పార్లమెంటులో ఎలాంటి చర్చ జరపకుండానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త నేర చట్టాల పై తిరిగి సమీక్ష జరపాలని అంతవరకు చట్టాల అమలు చేయడం ఆపివేయాలని రాయచోటి న్యాయవాదులు అన్నమయ్య జిల్లా కలక్టరేట్ ఎదురుగా బుధవారం నిరసన తెలియజేశారు . అంతకుముందు రాయచోటిలోని కోర్టు విధులను వారు బహిష్కరించారు. రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, సహాయ కార్యదర్శి డి. నాగ ముని నేతృత్వంలో కలెక్టరేట్ ఎదుట వారు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు తమకు అన్యాయం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి బాధ్యులను అదుపులోనికి తీసుకొని

2

రూ.1.91 కోట్ల విలువైన నాలుగు టన్నుల ఎర్రచందనం స్వాధీనం

నలుగురు స్మగ్లర్లు అరెస్ట్..కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశిల్

విశాలాంధ్ర-కడప : వైయస్సార్ జిల్లా ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తిలో పెద్ద ఎత్తున ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకుని నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఇటీవల జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఎర్రచందనం పై ఉక్కు పాదం మోపుతున్న పోలీసులు బుధవారం పోట్లదుర్తిలో తరలించడానికి సిద్ధం చేసిన నాలుగు టన్నుల విలువైన దుంగలను స్వాధీనం చేసుకున్నారు.వీటతో పాటు సహకరిస్తున్న ట్రాక్టర్ మినీ ట్రాక్టర్ ఒక మోటార్ సైకిల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చిన్న హుల్తి గ్రామానికి చెంది ప్రస్తుతం ఎర్రగుంట్లలో ఉంటున్న దూదేకుల బాషా, పత్తికొండ మండలం హెూసూర్ గ్రామానికి చెందిన, ప్రస్తుతం పోట్లదుర్తిలో ఉంటున్న పింజరి మహమ్మద్ రఫీ ,ఇదే గ్రామానికి చెందిన పోట్లదుర్తిలోనే ఉంటున్న అరవోళ్ళ రఫీ ,పోట్లదుర్తి గ్రామం ఎన్టీఆర్ కాలనీ చెందిన చిల్లుబోయిన శివ సాయి లను అరెస్ట్ చేశారు.ఈ మేరకు విలేకరుల సమావేశంలో యస్పీ సిద్దార్థ కౌశల్ వివరాలను వెల్లడించారు. కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశిల్ ఆదేశాల మేరకు జమ్మలమడుగు ఎస్‌డిపిఓ యశ్వంత్ ఆద్వర్యంలో యర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య, ఎస్ఐలు భాస్కర్ రెడ్డి మరియు చిరంజీవి మరియు సిబ్బంది తోటి రాబడిన సమాచారం మేరకు 03.07.2024 వ తేదీ ఉదయం 08.00 గంటలకు పోట్లదుర్తి గ్రామం దగ్గర న్యూ కాలనీకి పోవు రోడ్డు క్రాస్ వద్ద ప్రొద్దుటూరు-యర్రగుంట్ల రోడ్డులో ఒక మినీ లారీ రోడ్డుపైన వుండినది. సదరు మినీ లారీ లో పై తెలిపిన 1, 3 నుండి 4 వరకు తెలిపిన ముద్దాయిలు పారిపోవుటకు ప్రయతించగా ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది సహాయంతో ముద్దాయిలను పట్టుకోని, మినీ లారీని పరిశీలించగా అందులో 44 ఎర్రచందనం దుంగలు ఉండినవి. జగనన్న కాలనీ వైపు నుండి పై తెలిపిన 1 వ ముద్దాయి ఇంకా కొంత మంది మోటార్ సైకిల్ లో వస్తూ వుండగా వారి వెనకాల ఒక ట్రాక్టర్ వస్తూ వుండినది. పోలీస్ వారిని చూసి మోటార్ సైకిల్ లోని వ్యక్తులు మోటార్ సైకిల్ ను అక్కడే పడవేసి పారిపోయినారు. ట్రాక్టర్ డ్రైవర్ ను పట్టుకోని ట్రాక్టర్‌ను పరిశీలించగా 40 ఎర్రచందనం దుంగలు ఉండినవి. దూదేకుల భాషా

2

వైవీయూలో డిగ్రీ కోర్సులు : రిజిస్ట్రార్ ఎస్.రఘునాధ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో 2024-25విద్యా సంవత్సరం డిగ్రీ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు విశ్వవిద్యాలయ బాధ్య రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి వెల్లడించారు. బుధవారం వైవియు సిపి బ్రౌన్ భాష పరిశోధన కేంద్రంలో దూర విద్యా సంచాలకులు ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి , డీన్ ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు, ప్రొఫెసర్ అమృత ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎస్‌వి సుబ్బారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ విద్యా విధానం(ఎన్ ఈ పి)- 2020ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ (హానర్స్) ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్స్ కోర్సులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ కోర్సులు చదవడం ద్వారా భవిష్యత్తు-ఆధారిత విద్యా లభించడంతోపాటు ఎంచుకున్న రంగంలో లోతైన నైపుణ్యాన్ని గడిస్తారన్నారు. తద్వారా గ్రాడ్యుయేట్‌లను జాబ్ మార్కెట్ కు సరిపడా జ్ఞానము స్కిల్ పొంది సమాజ భవిష్యత్తు అవసరాలు తీర్చగల యొక్క పౌరులుగా తయారవుతారన్నారు. బీఎస్సీ (ఆనర్స్) ఫిజిక్స్ సబ్జెక్టుతోపాటు కంప్యూటర్ సైన్స్, నానో-సైన్స్, కంప్యూటేషనల్ ఫిజిక్స్, డేటా సైన్స్ , ఫిజిక్స్ , టెక్నాలజీ విద్యార్థి ఎంపిక చేసుకొని చదివే అవకాశం ఉందన్నారు. బీఎస్సీ (ఆనర్స్) రసాయన శాస్త్రం మేజర్ సబ్జెక్టుగా తీసుకోవడంతోపాటు అప్లికేషన్ కెమికల్ సైన్స్, కంప్యూటేషనల్ కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్ చదువచ్చన్నారు.

బీకాం (ఆనర్స్) కంప్యూటర్ సైన్స్‌ను ప్రధాన అంశంగా కలిగి ఉందన్నారు. బిజినెస్ కామర్స్ కంప్యూటర్ సైన్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీ ఇన్ఫర్మేషన్ సిస్టం మేనేజ్మెంట్ వంటి అంశాలలో బలమైన పునాది వేసే అవకాశం విద్యార్థికి లభిస్తుందన్నారు. నాలుగేళ్ల హానర్స్ కోర్స్ ఉత్తమ మార్కులతో పూర్తి చేస్తే నేరుగా రీసెర్చ్ లో ప్రవేశించే అవకాశాలు ఉందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాల యం 21వ శతాబ్దంలో ప్రపంచ అవసరాలకు తగ్గట్టు విద్యను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. వినూత్నమైన కోర్సులు, అత్యాధునిక ల్యాబ్ లు, నిష్ణాతులైన , ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన పరిశోధకులు, అంకితభావం కలిగిన అధ్యాపక బృందం వైవీయూలో ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నా మన్నారు. నిపుణులైన పరిశోధకులు ఆహ్వానించి నిరంతరము సెమినార్లు, వర్క్ షాప్ లు, సింపోజిఎంలు నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థుల జ్ఞానం పెరుగుతుందన్నారు. విశాలమైన ఆట స్థలంతో పాటు, అధునాతన జిమ్ సౌకర్యం, ఆహ్లాదకరమైన వాతావరణం, విద్యార్థుల నిరంతరం చదువుకునేందుకు వేలాది పుస్తకాలు, జర్నల్స్ కలిగిన అధునాతన గ్రంథా లయం క్యాంపస్‌లో ఉందన్నారు. విద్యార్థి వైవీయూలో ప్రవేశం పొందడం ద్వారా ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను పొందుతారన్నారు. ఆధునిక హాస్టళ్లలో సౌకర్యవంతమైన, సురక్షితమైన అభ్యాస వాతావరణాన్ని లభిస్తుందన్నారు. సెంటర్ ఆఫ్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ కే కృష్ణారెడ్డి మాట్లాడుతూ దూరవిద్య కోర్సులకు మంచి ఆదరణ లభిస్తుంది అన్నారు. ఉద్యోగులకు, విద్యార్థులకు అదనపు డిగ్రీలు పొందేందుకు వైవియు దూరవిద్య అందుబాటులోకి తెచ్చిందన్నారు. 8 కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒకే సమయంలో ఒక రెగ్యులర్ కోర్సు, మరొకటి డిస్టెన్స్ కోర్సు చదువుకోవచ్చని రెండింటికి ఒకే విలువ ఉంటుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలను తనిఖీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిదిలోనే ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మండల అబివృద్ధి అధికారి, శివ మల్లేశ్వరప్ప మండల విద్యాశాఖ అధికారి, వెంకటేశ్వర్లు టౌన్ కార్యదర్శి ప్రభాకర్ రావు కలసి ప్రభుత్వ వసతి గృహాలు ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీటి సమస్యలు ట్యాంకులు శుభ్రత పరిసర ప్రాంతాలు శుభ్రత ప్రతి వారం వాటర్ ట్యాంకులను శుభ్రత చేసుకోవాలని వసతి గృహ అధికారులకు సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు. విద్యార్థులకు ప్యూర్ వాటర్ ఇవ్వాలని ట్యాంకీలు వారం వారం శుభ్రతను చేయాలని విద్యార్థులకు భోజనాలు టయానికి చేతులు వారి ప్లేట్లు శుభ్రతను చేయించి ఆ తర్వాత భోజనాలను అందించే విధంగా చూడాలన్నారు.ఖాజీపేటలో ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సంఘటనలను విద్యార్థులకు ఏ పాఠశాలలో వసతి గృహాలలో జరగకుండా అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశాలతో అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ప్రభుత్వ పాఠశాలను పరిశీలన చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు అందులో భాగంగానే పరిశీలన చేయడం జరిగిందని వసతి గృహాలు శుభ్రతపై పలు సూచనలను సిబ్బందికి ఇచ్చారు అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను పాఠశాలను పరిశీలించారు భోజనాన్ని పరిశీలించి అన్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రతపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు కూడా కొన్ని సూచనలను సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగు టన్నుల ఎర్రచందనం స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

జగనన్న కాలనీలో వున్న తన ఇంటి నందు మొత్తం 158 ఎర్రచందనపు దుంగలను నిలువ చేసి వాటిని అధిక లాభం కొరకు అమ్మడానికి రాత్రి వర్షం వచ్చి రోడ్డు తడిగా వుండినందున ట్రాక్టర్ లో తన ఇంటి నుండి లోడ్ చేసుకొని మినీ లారీలో లోడ్ చేయడానికి పోతూ వుండగా పట్టుకున్నారని దూదేకుల భాషా ఇంటిలో 74 ఎర్రచందనం దుంగలు ఉండినవి. సదరు ఎర్రచందనం దుంగలను పోరుమామిళ్ల, బద్వేల్ పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతం నుండి తీసుకోని వచ్చి పొట్లదుర్తి గ్రామం, భాషా ఇంటిలో దంప్ చేసి అక్కడ నుండి చెన్నై కి తరలించే సమయంలో పట్టుబడటం జరిగినది. యర్రగుంట్ల పోలీస్ వారు చాకచక్యంగా వ్యవహరించి ఎర్రచందనం దుంగలను, పై వాహనాలను మరియు ముద్దాయిలను పట్టుకున్నందున ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్యని, భాస్కర్ రెడ్డి, టీవీఎన్ చిరంజీవిలను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కొత్త నేర చట్టాలపై సమీక్ష జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

కేసును విచారణ జరపాలని ఉండగా, కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకుండానే జరిగిన సంఘటనపై పోలీసులు ప్రాథమిక విచారణ చేసిన తర్వాత ఎఫ్ఐఆర్ చేయవచ్చునని నిబంధన పెట్టడం బాధితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనితో పోలీసులకు అపరిమిత అధికారాలు వచ్చి ఇష్టం వచ్చినట్లు చేసే అవకాశం ఉందని వారు అన్నారు. రిమాండ్ కు తరలించిన తర్వాత 15 రోజుల్లోగా ముద్దాయిలను పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఇప్పటివరకు ఉండగా నూతన చట్టాలతో 90 రోజుల వరకు పోలీసులు కస్టడీలోనికి తీసుకొనే అధికారం పోలీసులకి ఇచ్చారు ఇవ్వడం దారుణమన్నారు.పార్లమెంటులో ఏ బిల్లు పెట్టినప్పటికీ అది ఇంగ్లీషులో మాత్రమే ఉండాలని ఆర్టికల్ 348లో ఉండగా ఐపిసి, సిఆర్పిసి ఎవిడెన్స్ లకు అర్థం కాని భాషల తో వాటి పేర్లను మార్చివేసి గందరగోళం చేశారని వారు విమర్శించారు.ఈకార్యక్రమంలో న్యాయవాదులు ధనుంజయ్ కుమార్, చిన్నయ్య, ఆనంద్ కుమార్ ,హుమాయూన్ భాష, రవిశంకర్, ఖాదర్ బాషా, నిరంజన్, ఖిజరలి, ఉత్తేజ్ కుమార్, చంద్రశేఖర్, నాగాంజనేయులు పాల్గొన్నారు.

నవభారత్, పెర్లివైజల్స్ సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల ప్రజలకు రైతులకు నవభారత్ పెర్లివైజల్స్ సేంద్రియ ఎరువులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని సేంద్రియ రసాయన ఎరువులు వాటిని ఉపయోగించుకునే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నవభారత్ పెర్లివైజల్స్ సేంద్రియ కంపెనీపై అధికారులు వెంకటకృష్ణ వ్యవసాయ అధికారి నాగేంద్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధికంగా నవభారత్ పెర్లివైజల్స్ సేంద్రియ ఎరువులపై రైతులకు పంట పొలాలకు కావలసిన రసాయన సేంద్రియ ఎరువుల వాడకంపై నమ్మకం పై ప్రజలకు అవగాహన కల్పించారు ఎక్కువ శాతం తక్కువ డబ్బుతో సేంద్రియ రసాయన ఎరువులు వాడకాలపై రైతుకు నమ్మకం ఉన్న విధంగా పంటకు కావలసిన ఎరువులు వాడకాలపై వారికి అవగాహన కల్పించారు మొక్క దృఢంగా సూక్ష్మ జీవులను పంట నాణ్యత పై జింకు మరియు వివిధ రకాల రసాయన ఎరువులు పై అవగాహనను కల్పించారు ప్రతి రైతు పంట నమ్మకం పై రసాయన ఎరువులు వాడకాలపై తెలుసుకోవాలని సేంద్రీయ వ్యవసాయం నమ్మకం అంటే ఎరువు నవభారత్ సేంద్రీయ ఎరువులు కంపెనీపై నమ్మకం ప్రజలు ఉంచుకోవాలని వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని కక్కయ్య నగర చెందిన సోమిరెడ్డి పల్లె కేశవ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో వృత్తిని కుటుంబానికి ఆర్థిక సాయం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మూడమాల పోలి రెడ్డి మృతుడికి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు మృతుడు గతంలో పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగా పనిచేస్తూ కొన్ని కారణాలవల్ల విధుల నుండి తొలగించడంతో అప్పటినుండి చిల్లర దుకాణం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటే వాడని ఇటీవల మృతుడు అనారోగ్యం గురి కావడంతో మృతునికి ముగ్గురు పిల్లలు ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నట్లుగా భార్య చిల్లర దుకాణం లో పనిచేసుకుంటూ పిల్లలను భర్తను జీవనం గడిపే వారిని అనారోగ్యంతో భర్త మృతి చెందడంతో కుటుంబం లో పెద్దదిక్కు కోల్పోయారని వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మృతుని బంధువులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారును పూర్తిగా వినియోగంలోకి తేవాలి

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర - రాయచోటి :రాయచోటి పట్టణంలోని రైతు బజారును పూర్తిగా వినియోగంలోకి తేవాలని, ఇందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ అంశంపై జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారితో బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జేసి సమీక్షించారు. ఈ సందర్భంగా రాయచోటి సందలి రైతుబజారులో ఖాళీగా ఉన్న షాపులు భర్తీ చేయుటకు రోడ్డు సైడ్ ఉన్న చిన్న చిన్న వ్యాపారులను ఆహ్వానించాలన్నారు. టీ కొట్టు, డ్రై ఫ్రూట్స్, ఆయిల్ విక్రేతలు, టైలరింగ్, జనరల్ షాప్ తదితర వ్యాపారాలు చేసుకునే వారిని రైతు బజార్లో షాపులు ఏర్పా టు చేసుకునేలా ప్రోత్సహిం చాలని. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్‌కు సూచిం చారు. ఆసక్తి కలిగిన చిరు వ్యాపారులు ఎవరైనా మాసాపేటలోని జిల్లా మార్కె టింగ్ శాఖ అధికారి కార్యాలయంలో తమ వివరాలతో దరఖాస్తు సమర్పించవచ్చునని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి త్యాగరాజు పేర్కొన్నారు.

సమిష్టి కృషితోనే మెకానిక్‌ల సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర- రాయ చోటి:సమిష్టి కృషితోనే మెకానిక్ ల సమస్యల పరిష్కరించుకోవచ్చు అని రాయచోటి టు వీలర్ హెల్పర్స్ అసోసియేసన్ అధ్యక్షుడు పఠాన్ హబిబుల్లా ఖాన్ అన్నారు. మెకానిక్స్ డే ని పురస్కరిం చుకొని పట్టణంలో రాయచోటి టువీలర్ హెల్పర్స్ అసోసియేసన్ అధ్యక్షుడు పఠాన్ హబిబుల్లా ఖాన్ అధ్వర్యంలో బుధవారం ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలి చెక్ పోస్ట్ నుండి యస్ యన్ కాలని ,నేతాజీ సర్కిల్ ,నాలుగు రోడ్లు కూడలి మీదగా మాసాపేట బ్రిడ్జి వరకు నిర్వహించారు.టు వీలర్ మెకానిక్షల ఐక్యత వర్ధి ల్లాలంటూ నినాదాలతో ఈ ర్యాలి కొనసాగింది .అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి మెకానిక్స్ డే ని సంబరంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మెకానిక్స్ డే కార్య క్రమంలో ప్రతి టు వీలర్ మెకానిక్ యజమాని పాల్గొని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ప్రతి ఒక్కరం కలిసి కట్టుగా ఉన్నప్పుడే న్యాయపరమైన హక్కులను సాదించు కోవచ్చని గుర్తు చేశారు .ప్రభుత్వం ప్రస్తుత పరిస్థి తులలో నూతన టెక్నాలజీకి అనుగుణంగా టు వీలర్ మెకా నికులకు శిక్షిణా కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ ఎపి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అబ్బారి ఆనంద్ నాయుడు,ఆసిఫ్ మహమ్మద్ షరీఫ్,సెక్రెటరీ షౌకత్, జాయింట్ సెక్రెటరీ మహబూబ్ బాషా, మహమ్మద్ సలీం,రెడ్డి కుమార్,ట్రెజరర్ ఆయాస్... రామాంజి హాజరయ్యారు.

అత్యధిక ప్యాకేజీకి ఎంపికైన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక వేతనానికి ఎంపికయ్యాడని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన జి .విజయ్ కుమార్ ఆన్లైన్ విధానంలో బ్యాంకింగ్ వ్యవస్థకు చెందిన ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని కళాశాల మౌలిక వసతులు మరియు అధ్యాపకుల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దిగ్విజయంగా పూర్తి చేశాడు. ఈ విద్యార్థి ప్రతిభను గుర్తించిన జపాన్ దేశానికి చెందిన దిగ్గజ వ్యవస్థ అయిన సాఫ్ట్ బ్యాంకు సంస్థలో సంవత్సరానికి 32 లక్షల వేతనానికి ఎంపికయ్యాడని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ కే.పీ.వి సుబ్బయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు మరియు,అధ్యాపకులు అభినందించారు.

జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని ఎస్ వి కె స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని ఎస్ వి కె స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పి శివాజీ బుధవారం పాత్రికేయులకు తెలిపారు. జూన్ నెల 30 నుండి జూలై 2 వరకు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో హోరాహోరీగా జరిగిన 7 వ క్యాడిట్ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో కోడూరు పట్టణానికి చెందిన కె.అఖిల 52 కెజీల విభాగంలో బంగారు పథకం,ఎం రామ్ చరణ్ వెండి పథకం సాధించారన్నారు.బాలికల విభాగంలో జ్యోష్న,జ్యోతి,హరిత, బాలుర విభాగంలో జగదీష్ నలుగురు కాంస్య పతకాలు సాదించారన్నారు.బంగారు పథకం సాధించిన కె అఖిల ఆగష్టు 2 నుండి 4 వరకు విశాఖపట్నం లోని రాజీవ్ గాంధీ ఇండూర్ స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారన్నారు.

రోళ్లమడుగు తాగునీటి పథకం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - సుండుపల్లె : బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలికిరిలోని తన స్వగృహంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శివ శంకర్.జిల్లా కార్యవర్గ సభ్యులు భోజనపు శివలు కలిసి రోళ్లమడుగు త్రాగునీటి పథకం పూర్తి చేయాలని వినతిని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా సుండుపల్లె మండలంలోని 253 పల్లెలకు నీటి కొరత లేకుండా చేయచ్చన్నరు 50 శాతం పనులు బావులు, పైప్ లైన్ పూర్తి అయ్యాయాని రోళ్లమడుగు త్రాగునీటి పథకానికి అప్పట్లో 2018లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసినప్పటికి పనులు పూర్తి అవ్వకపోగా త్రాగునీటి సమస్యతో మండల వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేసారు త్వరలోనే కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేసి కూటమి ద్వారా పూర్తి చేస్తానని కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

ముక్కా వరలక్ష్మికి ప్రత్యేక ఆహ్వానం

విశాలాంధ్ర - రైల్వే కోడూరు: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించడానికి అహర్నిశలు కృషి చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి ని పుల్లంపేట మండలం ఎగువరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆహ్వానించి పూలమాలవేసి ఘనంగా సత్కరించి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. గ్రామంలోని గుడి వద్ద ప్రజలు, రైతులు,మహిళలు, కార్మికులు కర్షకులు అందరూ సుభిక్షంగా ఉండాలని ముక్కా వరలక్ష్మి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, భార్గవ్, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తొండూరు: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం తొండూరు మండలంలో జరిగింది. కొండాపురం మండలం లావనూరుకు చెందిన వేణుగోపాల్‌నాయుడు సొంత పనిమీద బైకుపై పులివెందులకు వచ్చాడు. అనంతరం ఆయన తిరిగి స్వగ్రామం లావనూరుకు బయలుదేరాడు. పులివెందుల నుంచి బయలుదేరి వేణుగోపాల్‌నాయుడు అటు వైపు తొండూరు నుంచి వస్తున్న ట్యాంకరు మదూరు క్రాస్ వద్ద ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వేణుగోపాల్‌నాయుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధ్దాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-పులివెందుల: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధ్దాం..పర్యావరణాన్ని రక్షించుకుందాం..అని పులివెందుల మండల విద్యాధికారి రామానాయుడు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని.. పురస్కరించుకుని పట్టణ పరిధిలోని ఇస్లాంపురం జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే హానికరమైన పరిణామాలపై అవగాహన కల్పించడం. జూలై 3న, ప్లాస్టిక్ బ్యాగ్‌ల వినియోగాన్ని తగ్గించడాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచమంతా 'అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం' ముఖ్య ఉద్దేశమన్నారు. నిత్య జీవనంలో భాగమైన ప్లాస్టిక్ సంచులు వదులుకోకుంటే భావితరాలకు పెనుముప్పేని,పర్యావరణానికి, మానవాళి మనుగడకు ప్లాస్టిక్ సంచుల వినియోగం పెద్ద సవాల్‌గా మారిందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని కోరారు.. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, యూనస్, మహమ్మద్ ఇక్బాల్, ప్రహ్లాద, విద్యార్థులు పాల్గొన్నారు.

మధర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వికసిత ఫౌండేషన్ చైర్మెన్ శూలం లక్ష్మిదేవి ఆధ్వర్యంలో కీర్తి శేషులు ముదిరెడ్డి మల్లారెడ్డి జ్ఞాపకార్థం పట్టణంలోని మధర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న హరిత రెడ్డి చేతులమీదుగా వికసిత ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన 40వ వార్డు వెంకట రమణమ్మ అనే పేద మహిళకు కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శూలం లక్ష్మిదేవి మాట్లాడుతూ పెళ్లిరోజులకు, పుట్టినరోజులకు, ఇలా వర్ధంతులకు పేదలకు అన్నదానం చేయడం కానీ పేదవారికి చేయూత ఇవ్వడం గాని మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మని తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలు అలవరుచుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విద్యార్థులు చిన్ననాటి నుంచే నైతిక విలువలు అలవర్చుకోవాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని నడింపల్లె మున్సిపల్ హైస్కూల్‌లో వివేకానందుని బోధనలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఒత్తిళ్లకు గురికాకుండా పట్టుదలతో చదవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనడానికి కావాల్సిన ఆత్మస్థైర్యం, విశ్వాసం, ధైర్యం వంటివి కలిగి ఉండాలన్నారు. ప్రణాళిక బద్ధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యనభ్యసించాలన్నారు. మహనీయుల స్ఫూర్తిగా తీసుకొని జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం 150మంది విద్యార్థులకు వివేకానందుడి విజయానికి మార్గం అనే పుస్తకాలను వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్తాఫ్, అహ్మద్, సంస్థ ప్రతినిధులు, పి.శ్రీనివాసరెడ్డి, టి.వెంకట సురేష్, విజయ్, ఉపాధ్యాయులు పద్మావతి, గంగాదేవి, జ్యోతి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వసతులతో నూతన బస్టాండ్ అభివృద్ధి-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డులో ఉన్నటువంటి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ దశలో ఉన్నందున బుధవారం ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సందర్శించి నిర్మాణ పనులు, మెకానిక్ షెడ్, రిపేరులో ఉన్న బస్సుల వివరాల గురించి తదితర వాటి గురించి డిపో డీఎం మల్లికార్జున రెడ్డి ఇతర అధికారులతో కలిసి చర్చించారు. అధికారులతో కలిసి మెకానిక్ షెడ్‌లోని వస్తువులు, క్యాంటీన్, విచారణ కేంద్రాన్ని, పార్సిల్ కౌంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పాల్గొన్నారు.

శివాలయం రూములకు వేలం వాయిదా వేయడం దారుణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శివాలయం రూములకు వేలం వేయడం దారుణమని, శివాలయం రూములకు సంబంధించి ఎవరికి తెలియకుండా వాయిదా వేయడం తగదని, ఎస్సీలకు రిజర్వేషన్ ఇవ్వడానికి..అధికారులు ఒప్పుకోనందుకే వాయిదా వేస్తున్నారని, కానీ గత మూడేళ్ల కిందట వాయిదాకు, ఈ సంవత్సరం వాయిదాకు ఇంకా తేది సంబంధం లేదు అన్నట్లు మాట్లాడుతున్నారని, శివాలయంకు సంబంధించి శంకర్ బాలాజి గత దశాబ్దాల నుండి అదే రూముల్లో కొందరే ఉండే విశయంలో సమాధానం చెప్పడం లేదని, అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజి చెప్పిన విశయం ప్రకారం ఇంకా మూడేళ్లు కాలేదని చెబుతున్నారని మూడేళ్ల కాకుండా నోటిఫికేషన్ ఎలా ఇచ్చారని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ, ఆంధ్రప్రదేశ్ దళిత సమైక్య జిల్లా అధ్య క్షుడు ఎల్లయ్య మాదిగలు ఒక ప్రకటనలో విమర్శించారు. దళి తులను పట్టించు కోకుండా ఇట్లాంటి విశయాలను ఎమ్మార్పీఎస్ సహించలేదని.. పదే పదే దళితులను విస్మరించడం తగదని తెలిపారు.

రికార్డుస్థాయిలో మార్కెట్ వేలంపాట

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో మార్కెట్ వేలంపాట రికార్డుస్థాయిలో పలికింది. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం హోరాహోరీగా జరిగిన ఈ వేలంపాటలో మండలంలోని కుప్పాలపల్లికు చెందిన రామగంగిరెడ్డి అత్యధికంగా రూ.40.30లక్షలకు వేలంపాట దక్కించుకున్నారు. దీంతో మార్కెట్‌కు మరింత ఆదాయం పెరిగిందని, పెరిగిన ఈ ఆదాయం వల్ల మార్కెట్‌కు మరిన్ని సౌకర్యాలు కల్పించుకునే అవకాశం లభించిందని అధికారులు వెల్లడించారు.

గుండెకు ప్లాస్టిక్ కాలుష్యం ముప్పు...! లయన్స్ క్లబ్ ఆఫ్ అవగాహన



విశాలాంధ్ర - రాయచోటి :లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో స్థానిక చౌడేశ్వరి గుడి దగ్గర జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బుధవారం ప్లాస్టిక్ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు అధ్యక్షులు లయన్ శివారెడ్డి తెలిపారు. అనంతరం జి ఎల్టీ కోఆర్డినేటర్ లయన్ హరినాథ్ రెడ్డి, సీనియర్ లయన్స్ సభ్యులు లయన్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ అత్యంత ముఖ్యమైన లోపాలలో దాని పర్యావరణ ప్రభావం ఒకటి. ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్య,పల్లపు ప్రదేశాలు, నీటి వనరులు మరియు సహజ పరిసరాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ప్లాస్టిక్‌లు కుళ్ళిపోవడానికి వందల నుండి వేల సంవత్సరాలు పట్టవచ్చు, కావున ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని తెలిపారు. కట్టు తప్పిన ప్లాస్టిక్ వినియోగం ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. నానాటికి పెంచిరిల్లుతున్న ప్లాస్టిక్ కాలుష్యం పుడమిని మానవ ఆరోగ్యాన్ని పలు ఇక్కట్లలోకి నేడుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, లయన్ నాగార్జున ఆచారి, లయన్ చాన్ బాషా, కార్యదర్శి లయన్ ఇందాద్ అహ్మద్, లయన్ ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఫలితాలతోనే రైతులకు ఎరువులకు సిఫారసు..మట్టి నమూనా సేకరణ

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలం సుండుపల్లి 2 రైతుసేవా కేంద్రం పరిధిలోని ఈ.రామయ్య పొలం లో మట్టి నమూనా సేకరణ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జెడిఎ చంద్ర నాయక్ మట్టి నమూనా సేకరణ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా మన ప్రాంతంలో భూమిలో భాస్వరం పొటాష్, నత్రజని ఎరువులు సమపాలలో ఉండే విధంగా చూసుకోవాలని చెప్పడం జరిగినది. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగానే ఎరువులను సిఫారసు చేసుకోవాలని సూచించడం జరిగినది.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో వెంకట మోహన్, మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా, రైతు సేవా కేంద్రం అధికారి మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

కడప నూతన ఎంఈఓకి ఘనంగా ఎస్టీయు సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నూతన ఎంఈవో-1 ఎఫ్ఏసిగా బాధ్యతలు స్వీకరించిన గంగిరెడ్డిని ఎస్టీయూ కడప నగర శాఖ ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో నూతన ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఎల్లప్పుడూ నేను ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ఇర్షాద్ అహ్మద్ ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి లియోస్ భాష నగర అధ్యక్షుడు సాదిక్ అలీ,ప్రధాన కార్యదర్శి సంజీవ రాయుడు,ఆర్థిక కార్యదర్శి అస్లం ,నగర పాలక స్కూల్ సూపర్వైజర్ మరియు జిల్లా నాయకులు నజీబుల్లా ఫక్రుద్దీన్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ : జెడిఎ చంద్రనాయక్

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలంలోని ఎరువుల దుకాణాలను జె.డి.ఎ చంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆగ్రో రైతు సేవకేంద్రం ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తూ ధరల పట్టిక, బోర్డులను షాపు ముందర అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించడం జరిగినది. ప్రతిరోజు ధరల వివరాలను కూడా అందులో పొందుపరచాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో వెంకట మోహన్, మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణానికి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ వైఎస్ మహమ్మద్ గౌస్ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. మహమ్మదీయ కాలనీలో నివాసం ఉంటున్న 22వ వార్డు కౌన్సిలర్ 31వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 31కేజీల కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే వరద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్నా, రామచంద్రారెడ్డి, బచ్చల ప్రతాప్, రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌యూపీ ప్లాస్టిక్ పై మున్సిపల్ కమీషనర్ రైడింగ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎస్‌యూపీ ప్లాస్టిక్ రైడింగ్‌లో భాగంగా బుధవారం నాడు మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి దాదాపు 200కేజీల ఎస్‌యూపీ ప్లాస్టిక్ మరియు 100ప్యాకెట్ల గ్లాసెస్‌ని సీజ్ చేశారు. ఈ రౌడింగ్‌లో శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు, సచివాలయం సిబ్బంది మరియు మేస్త్రీలు పాల్గొన్నారు.

విద్యుత్ రంగ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏ.పీ.ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల, ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి అనుబంధ ఏ.పీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామలింగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగ సుబ్బారెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం కడప నగరంలోని హెూచ్మెన్ భవన్‌లో ఏ.పీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ సంఘ జిల్లాస్థాయి సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూగ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా ఎనర్జీ అసిస్టెంట్/సెక్రటరీలను నియ మించుకోవడం జరిగిందని వారు నియమింపబడిన రోజు నుండి విద్యుత్ సంస్థలో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న ప్రతి పని వీరుతుని విద్యుత్ యాజమాన్యం చేయించుకుంటున్నదని వారన్నారు.స్పాట్ బిల్లింగ్ చేసే కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని వారందరికీ పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు.గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అదనపు కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి లు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం చూసుకున్నట్లయితే ప్రతి ఉద్యోగిపై పని భారం పెరిగిపోతున్నాదని వారన్నారు.

గత 20 సంవత్సరాల క్రితం ఉన్న ఉద్యోగులే ఇప్పుడు కూడా ఉన్నారని కానీ రోజు రోజుకు నూతన కనెక్షన్లు పెరిగిపోతున్నాయని అందుకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్యను కూడా పెంచాలని వారు డిమాండ్ చేశారు. వినియోగదారుల కనెక్షన్లకు అనుగుణంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పురుగు సేవల ఉద్యోగులం దరినీ క్రమబద్ధీకరించి వారందరికీ న్యాయం చేయాలన్నారు. 20,30 సంవత్సరాలుగా ఈ రంగంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసి రిటైర్మెంట్ అయ్యే సందర్భంలో ఒక్క రూపాయి కూడా చేతిలో లేకుండానే ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తున్నదని ఇది చాలా విచారకరమని వారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు రిటైర్మెంట్ సందర్భంలో విద్యుత్ సంస్థలు కనీసం 10 లక్షల రూపాయలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎ ఐ టి యు సి అనుబంధ సంఘాలను అన్నిటినీ ఐక్యం చేసి విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో కార్యాచరణను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగిరెడ్డి, హరి కేశవరెడ్డి, కొండారెడ్డి, రామకేశవులు, ప్రతాపరెడ్డి, దస్తగిరి, విశ్వనాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి, తదితరులు నాయకత్వం వహించారు.

ప్రైవేటు స్థలంలో బోరు చట్టవిరుద్ధం:డీఎల్‌పీఓ మస్తాన్‌వల్లి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లో ప్రభుత్వ నిధులతో బోర్లు వేయడం చట్టవిరుద్ధమని కడప డీఎల్‌పీఓ మస్తాన్‌వల్లి స్పష్టం చేశారు. మండల పరిధిలోని చిలమకూరు గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మరోమారు కడప-జమ్మలమడుగు డీఎల్‌పీఓలు మస్తాన్‌వల్లి, విజయభాస్కర్ విచారించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్‌గా వ్యవహరిస్తున్న రామకృష్ణ తన సొంత స్థలంలో గత కొన్నేళ్ల క్రితం ప్రభుత్వ నిధులతో బోరుబావి తవ్వించారు. చిలమకూరు ప్రజల నీటి అవసరాల నిమిత్తం ఇక్కడి నుండి నీరు సరఫరా చేశారు. ఇందుకు సంబందించి రూ.27లక్షల మేర విద్యుత్ బకాయిలు పెండింగ్‌లో ఉండడం గమనార్హం. నీటి ఎద్దడి ఉన్న సమయంలో ట్యాంకర్ల ద్వారా కూడా ఇక్కడి నుండే ప్రజలకు నీరు సరఫరా చేసి సదరు బిల్లులు కూడా మంజూరు చేయించుకున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై డీఎల్‌పీఓలు క్షేత్రస్థాయి విచారణ చేస్తున్నారు. ప్రైవేటు స్థలాల్లో బోరు వేసినట్లయితే సదరు యజమాని తన స్థలాన్ని పంచాయతీకి అప్పగించినట్లు వ్రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందని అలాకాని పక్షంలో ప్రైవేటు స్థలంలోనే బోరు ఉన్నట్లుగా తేల్చాల్సి ఉంటుందని మస్తాన్‌వల్లి స్పష్టం చేశారు. ఆ మేరకు సమగ్ర నివేదిక రూపొందించి తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ఇక్కడి వ్యవహారాలపై మరో రెండు రోజుల పాటు విచారణ జరపాల్సి ఉందని డీఎల్‌పీఓ మస్తాన్‌వల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్‌తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు బోరెడ్డి బాల వెంకటరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్, మురళీధర్‌రెడ్డి, సత్యం స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ లో నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వంతో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని జనసేన నాయకులు తుంగ రమణయ్య టిడిపి నాయకులు గుంటు ముక్కల చిన్న బాబు అన్నారు. అందూరి రాజగోపాల్ రెడ్డి ట్రాన్సూరాల శ్రీనివాసులు బుధవారం కడప నగరంలోని 7వ డివిజన్ శంకరాపురం 1,2 సచివాల యంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను ఆవిష్కరించి మిఠాయి పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలయిందని ప్రస్తుతం కూటమి ద్వారా రాష్ట్రాన్ని చక్కదిద్దే పనిలో కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు కార్యక్రమం లో రవిశంకర్ రెడ్డి,బోసం సిలాస్ ,వంశి యాదవ్ ,తుంగ,కిరణ్ .తుంగ మధు ,ప్రసిద్దేశ్వర్ బాబు, మొబైల్ బాషా శివన్న ,తుంగ సుబ్బారాయుడు ,తుంగ కొండయ్య ,అనమలశివకుమార్ ,తోట సుమన్ గంగరాజు రెడ్డిపల్లె మహేష్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని మహిళ వేడుకోలు

విశాలాంధ్ర-వీరబల్లి : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఓదివీడు గ్రామంలోని దూళ్ళ హరిజనవాడలో నాగరత్న అనే నలుగురు బిడ్డల గల వివాహిత పై అదే గ్రామానికి చెందిన పెద్ద రెడ్డయ్య అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు.తాను స్నానం చేయడానికి బాత్రూంలో కి వెళ్ళగా పెద్ద రెడ్డయ్య అనే వ్యక్తి బాత్రూంలోకి దూరి తన పై అత్యాచారయత్నానికి ప్రయత్నించబోయాడని బాధితురాలు నాగరత్న ఆరోపించింది.తాను గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి రావడంతో అక్కడ నుండి పెద్దరెడ్డయ్య పరారీ అయ్యాడని బాధితురాలు చెప్తుంది.తనకు న్యాయం చేయాలంటూ వీరబల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా నీపై అత్యాచారం ఎలా చేయబోయాడు,ఎక్కడ ఎక్కడ చేయి వేశాడు, ఎక్కడెక్కడ తాకాడు అంటూ తనపై వీరబల్లి ఎస్ఐ అసభ్యకరంగా హేళన చేస్తూ ప్రవర్తించాడంటూ బాధితురాలు నాగరత్న ఆరోపిస్తుంది.తనకు న్యాయం చేయక పోగా ఎస్ఐ ప్రవర్తించిన తీరు పై మనస్థాపానికి గురై తాను సూపర్ వాస్మెల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు నాగరత్న తెలిపారు.సూపర్ వాస్మోల్ తాగిన తనను తన కుటుంబ సభ్యులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నట్లు ఆమె చెప్తుంది.తనకు పెద్ద రెడ్డయ్య నుండి ప్రాణహాని ఉందని తనకు న్యాయం చేయాలని బాధితురాలు నాగరత్న వేడుకుంటుంది.

రేషన్ పంపిణీలో అవకతవకలు అరికట్టాలి : కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేదలకు ప్రభుత్వం అందించే రేషన్‌ను పాత పద్ధతిలోనే పంపిణీ చేస్తూ అందులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కౌన్సిలర్, మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ బాష డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్‌లోని 33వ రేషన్ షాప్ దగ్గర గతంలో పంపిణీ చేస్తున్న డీలర్‌ను పక్కన పెట్టి రేషన్ షాపు వద్ద కొత్త వ్యక్తి రేషన్ పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పెద్దాయన వరదరాజుల రెడ్డి దృష్టికి తెలియకుండా కొంతమంది అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అవకతవకలకు పాల్పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటి దగ్గరికే రేషన్ పంపిణీ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న శివ అనే వ్యక్తి తన సొంత నిర్ణయాలతో డీలర్లు మార్పు చేయడం ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం కొత్తగా జీవో విడుదల చేసి రేషన్‌షాప్ వద్ద రేషన్ పంపిణీ విధానం అమలుచేసి ఉంటే ఆ జీవో వివరాలను తహసీల్దార్ కార్యాలయం అధికారులు ప్రజలు తెలపాలని ఇర్ఫాన్ కోరారు.

4న జరగాల్సిన పీజీ పరీక్ష వాయిదా

-విద్యార్థి సంఘాలు బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో వైవీయూ నిర్ణయం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఈనెల 4వ తేదీన జరగాల్సిన పీజీ నాల్గవ సెమిస్టర్, డిగ్రీ ఏడవ సెమిస్టర్, ఇంజనీరింగ్, ఎంసీఏ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు యోగి వేమన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఎన్. ఈశ్వరరెడ్డి తెలిపారు. విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రిజిస్ట్రార్ ఎస్. రఘునాథ రెడ్డి సూచనలతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు తెలిపారు. వాయిదా పడిన పరీక్షను ఆయా పరీక్షల చివరి పరీక్ష తర్వాత నిర్వహిస్తామని తదనగుణంగా సూచనలను ఆయా కళాశాలలకు పంపడం జరిగిందని తెలిపారు.

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ వివరణ పొందిన మేకల రామచంద్రయ్య దంపతులకు ప్రధానోపాధ్యాయులు వి జయన్న ఉపాధ్యాయులు స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంఈవోలు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్, పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు శ్రీనివాస రాజు, జీకే రాచపల్లి హెచ్ఎం సుమలత,ఎంఈఓ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్

విశాలాంధ్ర-కమలాపురం : నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని కలిసిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట అసోసియేషన్ అధ్యక్షులు నాయకులు బుధవారం ఉదయం ఆయన కార్యాలయంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నిమర్యాదపూర్వకంగా పూలదండలు పుష్పగుచ్చాలు శాల వాళ్ళతో ఘనంగా మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సత్కరించారు అంతకుముందే తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి నీ అసోసియేషన్ వారు పూలదండలు పుష్పగుచ్చాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డిలు అసోసియేషన్ మండల అధ్యక్షులు నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు రెడ్డి సురేష్, అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, దాదాజహిర్, అంబటి సునీల్, వెంకట సుబ్బయ్య, రాము, మల్లి,ఇస్మాయిల్, సునీల్ కుమార్ రెడ్డి, సుదీర్, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : సంవర్దిని అఖిలభారత ట్రస్ట్ ఆధ్వర్యంలో మిట్టా లక్ష్మీ పద్మ సహాయంతో బుడగ జంగాల కాలనీలో పేద పిల్లలకు పుస్తకాలు, పెన్ను, పెన్సిల్, రబ్బరు, సాప్నర్ తదితర వస్తువులు అందజేయడం జరిగినది. అక్కడ ఉన్న పేద విద్యార్థులకు క్రమశిక్షణ, పరిశుభ్రత, నైతిక విలువలు, సంస్కారాలు నేర్పిచడం వారి భవితకు పునాదిని వేయుటకు తాను ఒక ట్యూటర్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వీటితో పాటుగా ఆ విద్యార్థులకు గుణాత్మక విద్యను, నైపుణ్యాన్ని,కళలను అందించుటకు బాల సంస్కార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లితండ్రులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యకర్తలు గంటా గురులక్ష్మి, ఉమా దేవి, లక్ష్మీ పద్మ,భాగ్యలక్ష్మి, రమణకుమారి, సుమలత, చెన్నయ్య, రామకృష్ణారెడ్డి, చెన్న కృష్ణయ్య, రమణయ్య, శ్రీనివాసరెడ్డికు, గురుమూర్తి పాల్గొన్నారు.

సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానికసి ఎస్ ఎస్ ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశాలు ప్రారంభించినట్లు ఆ కళాశాల చైర్ పర్స న్ సివి రాజ్ గోపాల్ రెడ్డి ప్రిన్సిపాల్‌లు తెలిపారు. బుధవారం బిఎస్ సి .బీసీఏ. బిఏ. బీకాం. ఎంఎస్సి.ఎంకామ్. గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

విద్యాసంస్థల బంద్‌కు మద్దతివ్వండి

విశాలాంధ్ర - వల్లూరు : ఈ నెల 4వ తేదీన తలపెట్టిన దేశావ్యాప్త విద్యాసంస్థల బంద్ కు వేదాస్, ఏపీ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వల్లూరు, జడ్పిహెచ్ఎస్ గంగాయపల్లి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి వెంకట్, రోని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వల్లూరు మండలంలోని అన్ని విద్యాసంస్థలకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, వాసు, ప్రేమ్ ఎస్ఎఫ్ఐ నాయకులు పానీ,రోని, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ సంచులను విడనాడకపోతే పెనుముప్పే

జెవివి సమాచార కార్యదర్శి సనావుల్లా హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: నిత్య జీవనంలో భాగమైన ప్లాస్టిక్ సంచులు వదులుకోకుంటే భావితరాలకు పెనుముప్పే అని నిపుణులు చెబుతున్నట్లు జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా తెలిపారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం సంబంధించి ఆయన మాట్లాడుతూ ప్రతియేటా జులై 3వ తేదీన అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం జరుపుకుంటున్నారు. పర్యావరణానికి, మానవాళి మనుగడకు ప్లాస్టిక్ సంచుల వినియోగం పెద్ద సవాల్‌గా మారిందన్నారు. ఓ చేతిలో సంచి.. మరో చేతిలో గొడుగు.. ఇది ఒక తరం అలవాటు. ఏదైనా కొనాల్సివస్తే తెచ్చుకునేందుకు ఉప యుక్తంగా ఉంటుందని గుడ్డ సంచి, ఎండైనా వానైనా రక్షణ ఇస్తుందని గొడుగు పెట్టుకునే వారు. వ్యక్తిగతమైన ఈ అలవాటు వల్ల మనిషి తనకు తాను మేలు చేసుకోవడంతోపాటు పర్యావరణాన్ని కాపాడే వారన్నారు. కాలంతో పాటు, ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాక ఇప్పుడీ రెండింటినీ పట్టుకోవడం 'ఈ తరం' నామోషీగా భావిస్తోందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం తీవ్రం కావడంతో పర్యావరణానికి పెనుముప్పుగా మారిందని

ప్రపంచ వ్యాప్తంగా 50 వేల కోట్ల ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్నారన్నాని, కనీసం రోజుకు 80 నుంచి 90 లక్షల టన్నుల వరకు సముద్ర గర్భంలో కలుస్తున్నాయని పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

పర్యవరాణానికి, భూతాపానికి ప్లాస్టిక్ వినియోగం పెనుముప్పుగా దాపురించింది. అంత ర్జాతీయంగా నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ విని యోగించి పడేస్తున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుప దం నుంచి పుట్టిందని దీనిని మొదటిసారి అలెగ్జాం దర్ పార్క్స్ అనే బ్రిటీష్ శాస్త్రవేత్త తయారు చేశారన్నారు. దీనిని క్రూడ్ ఆయిల్ (ముడి చమురు)తో తయారు చేస్తారని దీనిని సుమారు 400 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వరకూ వేడిచేసి, అందులో లభించే 'నాఫ్తా' అనే పదార్థాన్ని తిరిగి 800 డిగ్రీల వరకూ వేడి చేసిన తర్వాత తిరిగి 200డిగ్రీలకు చల్లారుస్తారని తెలిపారు. అందరూ చైతన్యవాంతులై ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.

పొన్నరంగన్ గౌడ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డు లో ఉన్న మురగన్ స్వీట్స్ అధినేత పొన్నురంగన్ గౌడ్ ఆరోగ్యం బాగా లేక వైద్య చికిత్సలు పొంది ఆదర్శ హైస్కూల్ సమీపంలోని నిర్మాలనగర్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పొన్నురంగన్ గౌడ్ ను బుధవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజంపేట ఇంఛార్జి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు పరామర్శించారు. మీకు అండగా మేము ఉన్నాం భయ పడవద్దని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తాను. ఏమీ ఆలోచన చేయవద్దు ఆరోగ్యం బాగౌతుందని ధైర్యాన్నిచ్చారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్, వార్డు మెంబర్ పోతురాజు నవీన్, మాజీ సర్పంచ్ నార్జాల హేమరాజ్, వార్డు మెంబర్ లాల్ భాష, ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కువైట్‌లో గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం అందించిన కువైట్ యాదవ సంఘం

విశాలాంధ్ర- అట్లూరు : మండల పరిధిలోని కామసముద్రం గ్రామానికి చెందిన ఈటె అయ్యవారయ్య ఏడాది క్రితం కువైట్ కి వెళ్ళాడు భార్య లక్ష్మమ్మతో పాటు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల నెల రోజుల క్రితం కువైట్లో పనిచేస్తుండగా ఒక్కసారి గుండెపోటుకు గురై అక్కడికి అక్కడే కుప్పకూలి మృతి చెందాడు అయ్యవారయ్య కుటుంబానికి పెద్ద దిక్కువగా ఉన్న కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు బ్రతుకు భారమైంది. చిన్న వయసులోనే మృతి చెందడంతో తమ కుమారులను చదివించుకుండే స్తోమత లేక అయ్యవారయ్య భార్య లక్ష్మమ్మ సహాయం కోసం కువైట్ యాదవ సంఘాన్ని ఆశ్రయించింది. స్పందించిన కువైట్ యాదవ సంఘం అధ్యక్షులు చల్ల బాబు యాదవ్, అట్లూరు మండల కువైట్ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల పోలు మునయ్య యాదవ్ లు ఆ కుటుంబ ఖర్చుల కోసం లక్ష రూపాయల విరాళాన్ని పంపించారు. కుటుంబ ఖర్చుల కోసం ఈరోజు బద్వేల్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు

బుర్రి రాజా యాదవ్, అట్లూరు మం డల పెద్దలు ఆవుల పోలు రమణయ్య యాదవ్,పగిడి పెద్ద ఎల్లయ్య యాదవులు అయ్యవారయ్య భార్య లక్ష్మమ్మకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న బద్వేల్ నియోజకవర్గ యాదవ కుటుంబాలకు గత పది సంవత్స రాలుగా ఎన్నో విధాలుగా ఆదుకుంటున్న కువైట్ యాదవ సం ఘానికి నియోజకవర్గ యాదవ కుటుంబ సభ్యులు ఆదుకోవడం ఎంతో శుభ పరిణామం అని నియోజకవర్గ ప్రజలు తెలపడం జరిగిందని వారు తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే రిలే దీక్షలు - ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పంచాయతీ కార్మికులకు పాత పద్ధతి ద్వారా టెండర్ల కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్‌లు అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోరుమామిళ్ళ గ్రామ పంచాయతీ, రంగసముద్రం పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు ఎఐటియూసి ఆధ్వర్యంలోఎంపీడీఓకార్యాల యం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలలో గత 15 సంవత్సరాల పైబడి కార్మికులుగాకొనసాగుతున్నా రన్నారు. ఆన్ లైన్ టెండర్ల ద్వారా కార్మికులను పంచాయతీలో నియా మకం చేసుకుని కొనసాగిస్తున్నారన్నారు. కానీ ఇటీవల దళారుల తాకిడి ఎక్కువైందని, వీరు వన్ సైడ్ టెండర్ తో కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారన్నారు. కార్మికు లకు ఉద్యోగ భద్రత, లేకుండా, సంవత్సరాల తరబడి కార్మికులు పనిచేసిన, చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న, రాజకీయ నాయకుల వేధింపులు భరిస్తూ, దుమ్ము, ధూళి వలన అనారోగ్య సమస్యలు తెచ్చుకొని రకరకాల అంటూ వ్యాధులతో అల్లాడుతున్నారన్నారు. పంచాయతీ కార్మికులకు, వేతనాలు పెంచకపోవడం, పియాఫ్, ఈయస్ సౌకర్యంలేకపోవడం, కార్మికులకు సంవత్సరానికి నాలుగు బట్టలు, గ్లౌజులు, సబ్బులు, శానిటేషన్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రిలేదీక్షలు చేపడతామన్నారు. పెండింగ్లో వేతనాలు అందించకకూర గాయలు నిత్యవసర వస్తువులు చివరకు పాలప్యాకెట్ ఇచ్చేవారు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. కనుక వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పీరయ్య, పంచాయతీ కార్మికుల నాగేష్, తిరుపాలు, కొండయ్య, ప్రసాదు, శ్రీరాములు, ఓబులమ్మ, నరేంద్ర, ఆంతోని, చిన్నయ్య, చిన్నక్క మధు, దానం తదితర కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-పీలేరు: విద్యుత్ సమస్యల పరిష్కార గేయంగా వేదికను ఏర్పాటు చేశామని పీలేరు విద్యుత్ ఈఈ. ముని చంద్ర తెలి పారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎస్ ఇ.సురేంద్ర నాయుడు ఆదేశాల మేరకు పీలేరు డివిజన్ నందు గల పీలేరు, పీలేరు రూరల్, కలికిరి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుండి వచ్చిన రైతుల సమస్యల గురించి పీలేరు డివిజన్ కార్యాలయం నందు ఏఈ శ్రీనివాసులు సుధాకర్,ఏ డి ఈ శివయ్య,డిస్కం ఏఈ రామమూర్తి జ్ఞాన శేఖర్ వారి ఆధ్వర్యంలో రైతుల సమస్యల మీద వారి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 12 సమస్యలను పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల అధ్యక్షులు సహాయ కార్యదర్శి రేవంత్ ,సురేష్ , బాలయ్య , మనికంట , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రామసముద్రం: విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ నీట్ లీకేజ్ కారణమైన వారిని అరెస్ట్ చేయాలని కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంనీట్ రీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలన్నారు.

నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి గంజి సుబ్బరాయుడు

విశాలాంధ్ర- సిద్ధవటం : కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వానికి కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం మాధవరం నందు తన నివాసంలో రాష్ట్ర వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి గెలుపు కోసం ఎనలేని కృషి చేసిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఆయన అన్నారు తిరుపతి రాజంపేట కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అని ఆయన ఎన్నికల ప్రచారం చేసినచోట ప్రతి పోలింగ్ బూత్ లో మెజార్టీ వచ్చిందని తిరుపతి అభ్యర్థి గెలుపు కోసం రాజంపేట అభ్యర్థి గెలుపు కోసం ఆయన చేసిన కృషి ప్రతి కార్యకర్తకు తెలుసు అని అన్నారు. ఎంతోమందికి సహాయ కార్యక్రమాలు వేశారని రాష్ట్ర అధిష్టాన వర్గం పరిశీలించి రాష్ట్రంలో సముచిత న్యాయం చేయాలని ఆయన అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు

విశాలాంధ్ర - కమలాపురం : ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో అసోసియేషన్ కమలాపురం ఎన్జీవో నాగలక్ష్మి రెడ్డి. కార్యదర్శి వెంకటరత్నం తోటి ఉద్యోగస్తులతో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కలిసి ఎమ్మెల్యేకి పుష్పకత్వాలు చాలా వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిం చేందుకు ప్రభుత్వం ఉద్యోగులు తమ వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి నరసింహారెడ్డి జాయింట్ సెక్రటరీ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల పోలీసులకు ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ సమీపంలో బుధవారం రూ.1.91 కోట్లు విలువ చేసే 4టన్నుల 158 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఎర్రగుంట్ల పోలీసులను జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అభినందించారు. ఇందుకు సంబందించిన వాహనాలు, దుంగలను స్వాధీనం చేసుకోవడం, నిందితులను పట్టుకొనేందుకు చాకచక్యంగా వ్యవహరించినందుకు సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

దత్త పుత్రుల దాహం.. నమ్మకానికి ద్రోహం

మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డిపై సిబిఐతో సమగ్ర విచారణ జరపించాలి

పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: దత్తపుత్రుల దాహంతో.. నమ్మకానికి ద్రోహం చేశారని, వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పిన వారికే మంగంపేటలో ఎక్కువ మంది పుంగనూరు, పీలేరు ప్రాంతం వాళ్లకే ఉద్యోగ అవకాశాలు కల్పించి స్థానికులకు అవకాశాలు ఇవ్వలేదని, మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డి పై సిఐడి లేదా సిబిఐ సంస్థ ద్వారా సమగ్ర విచారణ జరిగి చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. రాజంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మైనింగ్ శాఖలో డైరెక్టర్ గా ఉన్న వెంకట్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో మైనింగ్ విచ్చలవిడిగా దోపిడీ జరిగిందని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని నదుల్లో ఇసుకను తమ ఇష్టారాజ్యంగా వైఎస్ఆర్సిపి బడా నాయకులు దోచుపెట్టడమే కాక తను కూడా విచ్చలవిడిగా అక్రమార్చన చేశాడని ఆరోపించారు. మంగంపేటలో ముగ్గురాయిని దోచుకోవడానికి అతనిని డైరెక్టర్గా నియమించారని, వారి హయాంలో మంగంపేటలో ఏ గ్రేడ్ రాయిని బి గ్రేడ్ గానూ, సీ గ్రేడ్ గానూ చూపించి తన బినామీలకు వేలాది టన్నుల రాయి ఇచ్చి కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టి దాచుకున్నారని అన్నారు. ఆ అక్రమార్జనతో ఏటీవల రాజంపేట, రైల్వే కోడూరు ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు పెట్టారని, వీటి వెనుక వెంకటరెడ్డి తో పాటు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటివాళ్ళు ఎంతో మంది ఉన్నారని ఆరోపించారు. ఈ పెద్ద స్కాం తో వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం నష్టపోవడమే కాక వైసిపి నాయకులు చేతుల్లోకి మరియు వెంకటరెడ్డి చేతికి అందిందని, కావున సమగ్ర విచారణ జరగాలంటే ఒక ప్రత్యేక అధికారిని నియమించి రాష్ట్ర పరిధిలో సిఐడి ద్వారా గాని లేదా సిబిఐ ద్వారా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓపిసి మోచ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టపోగల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు జీ.కే నాగరాజు, రమణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు వేణుగోపాలచారి, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు డిపో నుంచి మరిన్ని సర్వీస్ లు నడపాలని పీలేరు డిఎం బండ్ల కుమార్ కు వినతిపత్రాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కలప రవి, రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.పీలేరు డిపో నుండి టి. సుండుపల్లి, సానిపాయి మీదుగా రాజంపేట వరకు ఆ రహదారిపై ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అక్కడ పరిసర ప్రాంతాల ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుటకు పీలేరు డిపో డి ఎం బండ్ల కుమార్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రూటు లలో బస్సు సర్వీసులను నడిపించాలని పేర్కొన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కలప రవి పీలేరు మండల ఉపాధ్యక్షుడు గురుమోహన్, మండల కార్యదర్శి రాజేష్,జనసేన నాయకులు సుబ్బయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా జోరందుకుందని ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధ వారం ప్రకటనలో ఆరోపిం చారు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్నారు.నిమ్మనపల్లి ప్రాజెక్టు ఏరు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకాసరులు ప్రతి రోజూ టిప్పర్లతో అక్రమార్గాన తరలిస్తూ రూ. లక్షలు గడుస్తున్నారని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అధికారులు ఎందుకు టిప్పర్ల జోలికి పోవడం లేదన్నారు. మదనపల్లె రూరల్ లోని వేంపల్లె సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ నుంచి ఇసుకను తరలిస్తున్నారని స్థానిక ప్రజలు మండల రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తున్నా పట్టించుకోకపోవడంలేదు.

సి.రామచంద్రయ్యకు ఎమ్మెల్సీ పదవిపై హర్షం

విశాలాంధ్ర- సిద్ధవటం : రాష్ట్ర సీనియర్ నాయకులు సి రామచంద్రయ్యకు రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం సి రామచంద్రయ్య కు ఎమ్మెల్సీగా ఎన్నిక చేయడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మండల కేంద్రమైన సిద్ధవటంలో తెలియజేశారు. గతంలో ఎన్నో పదవులు అలంక రించి రాష్ట్ర చరిత్ర సృష్టించిన సి రామచంద్రయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయనకు గౌరవ సంప్రదాయంగా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం కూటమి నేతలకు ఉత్సాహంగా ఉందని అన్నారు వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్న సి రామచంద్రయ్య వైయస్సార్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలపై ధరల నియంత్రణలో పెను భారం మోపుతున్నారని రాష్ట్ర అభివృద్ధి చేయలేదని తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారని ఆయన పదవుల కోసం ఏనాడు పాకులాడలేదు అని ఏ ప్రభుత్వమైనా కూడా ఆయన సేవలు గుర్తించి పదవులు ఇస్తున్నారని కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు రాజంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఆయనకంటూ తగిన గుర్తింపు ఉందని త్వరలో ఆయనకు ఘనంగా సన్మానం చేయబోతున్నామని తెలియజేశారు.

మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ప్రెసిడెంట్ నందగోపాల్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి వెల్లడించారు. మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో బుధవారం ప్రెస్‌క్లబ్‌లో సమావేశమై నూతన కమిటీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నందగోపాల్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గత నెల 26 న మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశానికి 207 మంది సభ్యులు హాజరు కావడం జరిగిందని, ఈ సందర్భంగా పాత కమిటీ గత 10 సంవత్సరాలుగా ఎలాంటి సర్వసభ్య సమావేశాలు నిర్వహించలేదని, ఇష్టానుసార నిర్ణయాలు తీసుకుని కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇందుకు కారణమైన పాత కమిటీ రద్దు చేస్తూ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని వివరించారు. కోర్టుల చుట్టూ తిరగడం వలన కార్మికులకు ఇప్పటికే చాలా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత కమిటీ వారు రికార్డులను అప్పగించాలని కోరారు.

కృత్రిమ కాలు క్యాంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మదనపల్లె : 25వ తేదీ కడప మరియు అన్నమయ్య జిల్లాలలో విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాలు ఏర్పాటు చేసే క్యాంపును నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు తెలిపారు. కడప కలెక్టర్ కార్యాలయం లోని డి-బ్లాక్ నందు, అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం, రాయచోటి నందు ఈ క్యాంపు చేపడుతున్నామన్నారు. రెండు జిల్లాల్లో ఒకేసారి కాలు కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 20 రోజుల తరువాత రూ.51000/- విలువ గల ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడునని తెలియజేశారు. అవసరమగు అర్హులైన వారు 9966445110, 8074623993 నెంబర్ల కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్యాంపు కు వచ్చేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, మెడికల్ సర్టిఫికెట్ లను రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో పాటు రెండు ఫోటోస్ తీసుకురావాలని తెలిపారు.

వందశాతం బిసిజి టీకాలు వేయాలి

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండల వ్యాప్తంగా వంద శాతం బి సి జి టీకాలు వేయాలని జిల్లా అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఉన్న టీకాల శీతలీకరణ, కాన్పుల గది, రోగులకు అందు సేవలు తదితర అంశాలపై ఆరాతీశారు, అలాగే ఉపకేంద్రం తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలాగే ఇనగలూరు ఉపకేంద్రంలో కూడా జరిగే టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు, అక్కడి రికార్డులు, టీకాల కార్యక్రమం ను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అడల్ట్ బిసిజి టీకాలు 100 శాతం చేయాలని, అలాగే ఈ నెల మొత్తం అమలవుతున్న స్టాప్ డయేరియా కార్యక్రమం యందు 5 సం ల వయస్సు పిల్లలకు. తల్లులకు సమావేశాలు నిర్వహించి అతిసార వ్యాధిపై అవగాహన కల్గించాలన్నారు. ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వారిని ఉన్నత ఆసుపత్రులకు తరలించి. అతిసారవ్యాధి కారకం మరణాలు లేకుండా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మా, జిల్లా కమ్యూనిటీ అధికారి మునిరెడ్డి,హెల్త్ ఎద్యుకేటర్ మల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ..మనందరి బాధ్యత

విశాలాంధ్ర-పులివెందుల: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి అన్నారు. సింహాద్రిపురం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఆయన ఎమ్మార్వోతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధాని మోదీ ఢిల్లీలో ఈ నెల 5వ తేదీన బుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని ఒక్క చెట్టు-అమ్మ కోసం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అదే రోజు ఈ కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని ఒక్కొక్కరు మొక్కనను నాటాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాసరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, అమర్నాథరెడ్డి, ద్వారకనాథరెడ్డి, పివి రమణారెడ్డి, భాస్కర్శర్మ తదితరులు పాల్గొన్నారు.

డయేరియాని అరికట్టాలి

విశాలాంధ్ర - జమ్మ లమడుగు : ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటించి డయేరియాను నియంత్రించా లని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ బాలుర హాస్టల్,ప్రభుత్వ బాలుర వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియాను అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసామన్నారు. తనిఖీల్లో భాగంగా నీటి సరఫరా,పారిశుధ్యంపై సంబంధిత వార్డన్లకు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో డి.ఈ బాలమల్లేశ్వర్, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యరంగంలో ఆయుష్ డాక్టర్లను భాగస్వామ్యం చేయాలి: ఎస్పీఎఫ్

విశాలాంధ్ర-పులివెందుల: వైద్యరంగంలో ఆయుష్ డాక్టర్లను కూడా భాగస్వాములను చేయాలని ఎస్పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో అపార అనుభవం కలిగిన ఆయుష్ డాక్టర్లు ప్రభుత్వపరంగా తగు ప్రోత్సాహం లభించకపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. 2008 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుంచి ఏ విధమైన నోటిఫికేషన్ విడుదల కాలేదని తెలిపారు. గత ప్రభుత్వాలు ఆయుష్ వైద్య విధానాలను ఎంతో చిన్న చూపు చూశాయని తెలిపారు. వైద్య ఆరోగ్య అంశాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అల్పాదాయ వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించే అమృత సంజీవని భారత ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ఒకటి అన్నారు.. ఈ పథకంలో ఆఫీసర్స్ గా ఆయుర్వేద పట్టభద్రులైన వైద్యులను నియమించాలన్న ప్రభుత్వ నిబంధన ఉందన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా ఆ పథకంలో బి ఎస్ ఈ(నర్సింగ్) వారిని నియమిస్తున్నారని కిషోర్ వెల్లడించారు. పదవి విరమణ ఉయోపరిమితిని 63 సంవత్సరాల కు పెంచుతూ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల అనేక సంవత్సరాలుగా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ లేకపోవడం, అలాగే సమాజంలో సరైన ప్రోత్సాహం, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వారందరూ నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలోపతిలోకి ఎం బి బి ఎస్ లాగా ఆయుష్ డాక్టర్ ని తయారు చేయడానికి ప్రభుత్వం లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వారందరూ వైద్య విద్యలో గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందారన్నారు. వీరందరికీ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తే వారందరూ ఎంతో ఉత్సాహంగా విధులు నిర్వహించే అవకాశం ఉందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వారి మనుగడ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు వంటిదని ప్రభుత్వాల గ్రహించాలన్నారు. ఇప్పటికీ వారందరూ ఉద్యోగ ఉపాధి కోసం ప్రభుత్వం వైపు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ఆయుష్ డాక్టర్లను భాగస్వాములుగా చేర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.

పీహెచ్సీలో మందుల కొరత లేదు

డయేరియాపై కొనసాగుతున్న సర్వే

విశాలాంధ్రతో వైద్యులు జ్యోత్స్న, ప్రియాంక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్సీ) మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యశాల డాక్టర్లు జ్యోత్స్న, ప్రియాంక స్పష్టం చేశారు. బుధవారం వీరు విశాలాంధ్రతో మాట్లాడుతూ డెంగ్యు, టైఫాయిడ్, మలేరియా జ్వరాల తీవ్రత ఈ ప్రాంతంలో లేదన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం అధికంగా ఉన్నందున తమ శాఖాపరంగా అప్రమత్తంగా ఉన్నామని వారు వివరించారు. ప్రజలు కూడా వ్యక్తిగతంగా శుభ్రత పాటించాలన్నారు. ప్రభుత్వం అవసరమైన మేరకు పీహెచ్సీలో మందులు అందుబాటులో ఉంచిందన్నారు. ప్రస్తుతం డయేరియా (అతిసార) వ్యాధిపై సర్వే కొనసాగుతోందని ఆగస్టు 30 వరకు ఈ ప్రక్రియ జరుగుతుందని డాక్టర్లు వివరించారు. ఈ నెల 18 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు కుష్టువ్యాధిపై సర్వే జరుగుతుందని వారు తెలిపారు. సమావేశంలో సూపర్వైజర్ ఓబులేసు కూడా పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం తనిఖీ :మెనూపై తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ ఆరా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రాణివనం ప్రాంతంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని బుధవారం మండల తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పారిశుధ్యం, నీటి ట్యాంకుల శుభ్రత, తాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం అక్కడి విద్యార్థినీలతో ఆమె పలు అంశాలపై మాట్లాడారు. మెనూ ప్రకారం వసతిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్, హెచ్డబ్లుఓతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తికాని కల్వర్టు పని ఇబ్బందుల్లో చిన్నారులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చిన్న చౌక్ ప్రాంతంలో బైపాస్ రోడ్డు నుండి మాచుపల్లి రోడ్డు వరకు గత ప్రభుత్వం లో రోడ్డు పనులను ప్రారంభించారు. రోడ్డువేస్తున్న పనులలో భాగంగా కల్వర్టును రోడ్డుకు అడ్డంగా తీసి కొన్ని రోజులు గడుస్తున్న కాంట్రాక్టర్ మాత్రం పనులు మొదలు పెట్టకపోవడంతో స్థానికంగా ఉండే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చిన్నారులు కల్వర్టు దాటడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా ఉండే ప్రజానీకానికి ఇబ్బందికరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ త్వరగా పనులు మొదలుపెట్టి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చిన్నారులకు స్థానికులకు స్థానికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యాసంస్థల బంద్ను జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర-గాలివీడు: ఈనెల 4న విద్యాసంస్థల బంద్ను జయప్రదం చెయ్యాలని ఏపీఎస్ఎఫ్ కడప,చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు దేశముద్రపు కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నీట్,నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పలు విద్యార్థి సంఘాల నాయకులతో కలసి దేశ వ్యాప్తంగా స్కూళ్లు,కాలేజీల బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అసమార్థంగా పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్టీఏ ను రద్దు చేస్తూ, లీకేజీకి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులంతా తరగతులు బహిష్కరించి బంద్ లో పాల్గొని నిరసనలు తెలియజేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘు నాయకులు పాల్గొన్నారు.

అతికారి క్రిష్ణకు నామినేటేడ్ పోస్ట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీకి చెందిన మాజీ ఉప మండలాధ్యక్షుడు మాసా బాలక్రిష్ణ బుధవారం తన స్వగృహంలో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో రాజంపేట జనసేన సీనియర్ నాయకుడు అతికారి క్రిష్ణ తనదైన శైలిలో అటు తిరుపతి ఎన్నికల పరిశీలకుడిగా ఆరణి శ్రీనివాసులు గెలుపుకోసం ఇటు రాజంపేట అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం గెలుపుకోసం ఎంతగా కృషి చేశారో అందరికీ తెలిసిన విషయమే కానీ దురదృష్టవశాత్తు బాలసుబ్రహ్మణ్యం ఓడిపోవ డం భాదాకరమన్నారు. ఎన్నికలతో పని లేకుండా కార్యకర్తలకు నిరంతరం అందు బాటులో వుంటూ వారికి అండగా నిలుస్తూ ఆపదలో వున్న నిరు పేదలకు నిస్సాహాయ కులకు మానవత్వంతో సహాయం చేస్తూ నిత్యం ప్రజల్లో వుంటున్న అతికారి క్రిష్ణ కి కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలన్నారు.ఆయనకు నామినేటెడ్ పోస్ట్ ఇచ్చి తన సేవలను కూటమి పార్టీలు వినియోగించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం

విశాలాంధ్ర- సిద్ధవటం : వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర దివాలా తీసింది అని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. ఉప్పరపల్లి గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాలు అంటూ గ్రామ గ్రామాన మీ రత్నాలు అందజేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మీ ప్రభుత్వంలో సిద్ధవటం మండలం లో ఏ గ్రామంలో అయినా ప్రజా అవసరాల నిత్య సిసి రోడ్లు వేసిన దాఖలాలు లేవని అభివృద్ధి ఏమాత్రం జరగలేదని మా ప్రభుత్వంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వాలంటరీ వ్యవస్థ లేకుండా సచివాలయ ఉద్యోగస్తుల చేత పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారంతో మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతి రాజధాని కోసం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొంతమంది మా డిప్యూటీ సీఎం పై అనుచిత వాక్యాలు చేశారని ఇప్పుడు వాళ్ళందరూ ఎక్కడ ఉన్నారని అధికారం ఉంది కదా అని మీరు అన్న మాటలు ప్రతి కూటమినేతల్లో ఉందని అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య,అనుమతులు లేని లేఅవుట్లు, అక్రమ భవంతులపై చర్చించాలి:ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరపాలక సంస్థ పరిధిలోని త్రాగునీరు, అక్రమ భవంతుల నిర్మాణాలపై సమర్థవంతమైన చర్చ కడప నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో4న (నేడు)జరుగు జనరల్ బాడీ సమావేశంలో జరిపి తగు నిర్ణయాలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ కడప నగరంలో నేటికీ అక్కాయిపల్లి, రవీంద్ర నగర్, నబీకోట్ తదితరుల ప్రాంతాల్లో ఇప్పటికీ రెండు రోజులకు మూడు రోజులకు మంచినీరు వస్తున్నదని వర్షాకాలం, వేసవికాలం అని తేడా లేకుండా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో అన్ని నగరాలకు తాగునీటి జలయాసయాలు ఉన్న ఒక్క కడప నగరానికి మాత్రమే తాగునీటి జలాశయం లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. కడప నడిబొడ్డులో పోలీస్ సంక్షేమ స్థలంలో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే లీజును బహిర్గతం చేయకుండానే అటు రెవెన్యూ ఇటు సిటీ ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే ఇటు సచివాలయం సిబ్బంది కన్నెత్తి చూడకుండా అక్రమ కట్టడాలను సక్రమం చేయడంలోనే నిమగ్నమై పనిచేశారని అలాంటి అధికారుల పైన చర్యలు తీసుకోకుండా నగరపాలక సంస్థ కమిషనర్ నోరు మెదపకుండా, చర్యలు తీసుకోక పోవడ వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. నగర శివారు ప్రాంతాలలో విచ్చలవిడిగా అక్రమ లేఔట్ లు నిర్మించి భవంతులు నిర్మిస్తున్న సిటీ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని చర్యలు తీసుకోకుండా మీనవేశాలు లెక్క వేస్తున్నారని ఆరోపించారు. అమృత్ స్కీం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బుగ్గ వంక సుందరీకరణ పనులు,టీడ్కో ఇండ్లు పంపిణీ, నగరంలో నిర్మిస్తున్న కూడళ్ళు, జనరల్ ఫండ్ నిధులు ఖర్చు చేయడంపై అర్థవంతమైన చర్చ జరగాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కే.మునయ్య, ఎస్ గౌస్ లు పాల్గొన్నారు.

ఐబిసి కంపెనీ భూమిని స్వాధీనం చేసుకోవాలి - సిపిఐ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఐబిసి కంపెనీ యాజమాన్యం ఆక్రమించుకున్న వందల ఎకరాల భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేద దళితులకు గిరిజనులకు పంచాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జె.చిన్నయ్య,మండల కార్యదర్శి డి రాజశేఖర్ డిమాండ్చేశారు.బుధవారం అనంతరాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 1/4 సర్వే నెంబర్ లో 300 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు గిరిజనులకు సెంటు భూమి కూడా లేదన్నారు.కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అటువంటి పేద వారికి భూములు ఇవ్వాలన్నారు.అదికారులు దళితుల కడుపు కొట్టి ఐబిసి కంపెనీ యాజమాన్యానికి ప్రభుత్వ భూములను కట్ట బెట్టడం దారుణం అన్నారు.భూమి లేని పేద కుటుంబాల వారికి 2 ఎకరాల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ అద్వర్యంలో భూ పోరాటాలు చేపట్టి ఎర్ర జెండాలు నాటి ఆక్రమించి నిరుపేదలకు పంచి పెడతామన్నారు. వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

కడప ఎన్సిసి బెటాలియన్ తిరుపతి తరలింపు ఆపే వరకు పోరాడుతాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లాలో ఉన్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నా ఎన్సిసి బెటాలియన్ క్యాంపును దుర్మార్గంగా తిరుపతికి తరలించడం అన్యాయమని తక్షణమే తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఎ, బి, సి సర్టిఫికెట్స్ను వెంటనే విడుదల చేయాలి 2023-2024 ఎన్రోల్మెంట్ కొనసాగించాలి. అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి. ప్రతి సంవత్సరం ఎన్సీసీలో జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులు రెండు వేల మంది విద్యార్థులు చేరుతున్నారని తెలిపారు. కడపలో ఉన్న బెటాలియన్ ను తిరుపతికి తరలించడం అన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

"అటల్ టింకరింగ్ ల్యాబ్లను సమర్థవంతంగా నిర్వహించండి"

ప్రయోగ పద్ధతిలో పాఠ్య బోధన చేయండి

కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి పిలుపు!

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రీజియన్ లెవెల్ అటల్ ల్యాబ్ల వర్క్ షాప్ మాసాపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కడప ఆర్జెడి రాఘవరెడ్డి, అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జెడి రాఘవరెడ్డి మాట్లాడుతూ మూసపోసిన బోధన విధానానికి స్వస్తి పలకాలని, ప్రయోగాలు నిర్వహిస్తూ పాఠ్య బోధన జరపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఉపయోగించుకొని విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందింపజేస్తూ, నూతన ఆవిష్కరణలను రూపొందించాలన్నారు. అన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాలను ఉపయోగించుకొని విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందింప చేయాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలని తద్వారా భావి శాస్త్రవేత్తలను రూపొందించాలని ఆయన సూచించారు. అనంతరం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ రాయలసీమ పరిధిలోని 10 జిల్లాల జిల్లా సైన్స్ అధికారులకు, హబ్ ఏ టి ఎల్ ప్రధానోపాధ్యాయులకు, ఇన్చార్జి టీచర్లకు నేటి నుండి మూడు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతోందన్నారు. యూనిసెఫ్ సహకారంతో, రాష్ట్ర సమగ్ర శిక్ష ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తోందన్నారు. ప్రతి జిల్లా నుండి ఒక హబ్ అటల్ టింకరింగ్ ల్యాబ్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహింపజేసేటట్లు చేయడం ఈ వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. హబ్ పాఠశాలల సహకారంతో మిగిలిన అటల్ ల్యాబ్ లను అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. పూనేకి చెందిన విగ్యాన్ ఆశ్రమం కు చెందిన వెంకటేష్, హేమ లు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఏఎమ్ఓ సమీవుల్లా, డిసిఇబి సెక్రటరీ నాగముని రెడ్డి, నోడల్ టీచర్ ఆంజనేయులు, గ్రేటర్ రాయలసీమ 10 జిల్లాల నుండి హబ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్లు, అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్చార్జి టీచర్ లు పాల్గొన్నారు.

మల్లెమాల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైద్యునిగా, సాహితీకారునిగా, సంఘసేవకునిగా, ఆధ్యాత్మిక సంస్థల సంచాలకులుగా డా. మల్లెమాల వేణుగోపాల్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని యోగి వేమన పాలక మండలి సభ్యులు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. డా. మల్లెమాల వేణుగోపాల్ రెడ్డి మొదటి వర్ధంతిని పురస్కరించుకొని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఆధ్వర్యంలో బుధవారం ఆయన సంస్మరణ సభను నిర్వహించింది.జిల్లా రచయితల సంఘంతో కలసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మల్లెమాల నిరంతరం వైద్యసేవలందిస్తూనే సాహిత్యరంగాన్ని వదలకుండా అనేక రచనలు చేశారని ఎంతో మంది యువ రచయితలకు మార్గదర్శకులయ్యారన్నారు.కవిగా, కథకునిగా, నవలాకారునిగా సుప్రసిద్ధులైన మల్లెమాల వారి ఆవలిగట్టు నవల, జ్వలనం కథాసంపుటి ప్రసిద్ధమ్కెనవని, చచ్చేమి సాధిస్తావు మొదలైన నాటకాలు కూడా రాశారన్నారు. కొండూరు జనార్ధన రాజు మాట్లాడుతూ వేణుగోపాల్ రెడ్డి గతంలో జానమద్ది హనుమచ్ఛాస్త్రితో కలసి కడప జిల్లా రచయితల సంఘం ఆవిర్భావానికి కృషిచేశారని ఆ సంస్థకు ఎన్నో ఏళ్ళు అధ్యక్షునిగా ఉండి ప్రసిద్ధులైన కవులను, రచయితలను కడపకు రప్పించి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు చేశారని అన్నారు. డా. వెల్లాల వేంకటేశ్వరాచారి మాట్లాడుతూ సాహిత్య అకాడమీ సభ్యులుగా, అధికార భాషా సంఘం సభ్యులుగా ఆయన తెలుగు భాష, సాహిత్యాలకు సేవలందించారని, కడపలో రాజీవ్ విద్యా కేంద్రాన్ని స్థాపించి ఆధ్యాత్మిక ప్రగతికి తన వంతు కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో మూల అయ్యవారు రెడ్డి, డేవిడ్, విజయ్, సతీష్, గొబ్బూరి కోటేశ్వరరావు, బాబు, జ్యోతి జార్జి పాల్గొన్నారు.

రిమ్స్‌లో పేరుకే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

వైద్యానికి తాళం ..ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర -కడప : వైద్యరంగంలో కడప జిల్లాకే తల మాణికమైన సర్వజన ఆసుపత్రి (రిమ్స్ జనరల్ హాస్పిటల్) నందు లెక్కలేనన్ని సమస్యలు ఉన్నాయని, మాజీ ముఖ్యమంత్రి ఐదేళ్ల పాలనలో సొంత జిల్లాలో వైద్య రంగాన్ని అభివృద్ధి చేయలేదని చిన్నచిన్న జబ్బులు వచ్చిన పక్క ఊర్లకు (తిరుపతి కర్నూల్) పరుగులెత్తాల్సిన పరిస్థితి దాపురించిందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సర్వజన ఆసుపత్రి నందు ఆర్ సి పి బృంద సభ్యులతో కలిసి ఆయన పర్యటించారు, ఈ సందర్భంగా అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయని వివరించారు. గత పాలకులు ఎంతో ఆర్భాటంగా నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తాళాలకే పరిమితమైందని, అందులో పని చేయటానికి సిబ్బంది, వైద్య పరికరాలు లేకుండా భవనాలు నిర్మిస్తేనే సూపర్ స్పెషాలిటీ అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఓపిలోని ఎక్సరే, సిటీ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, డిపార్ట్మెంట్ నందు వర్క్ స్టేషన్ రిపోర్టింగ్ సిస్టం, టెక్నీషియన్స్, డేటా ఆపరేటర్లు, అర్హత కలిగిన వైద్యులను నియమించాలని, ఆ విభాగం నందు ఆరు ఏసీలు ఉంటే అందులో ఒకటి కూడా పనిచేయడం లేదని అందువల్ల పని ఆలస్యం అవుతుందని వెంటనే ఏసీలు, ఫ్యాన్లు మరమ్మత్తులు చేసి అందుబాటులో తేవాలని ఆయన కోరారు. ఐ పి నందు అత్యవసర విభాగమైన క్యాజువాలిటీ చాలా రద్దీగా ఉంటుందని రోగులకు ఏమాత్రం సరిపడలేదని దానిని మరికొంత విస్తరించటం అవసరమన్నారు, మరుగుదొడ్లలో నిరంతరం నీరు వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు, వార్డులలో రోగులను పరామర్శించడానికి వచ్చిన వారికి ఆసుపత్రి మొత్తంలో ఎక్కడ కుర్చీలు లేవని, రోగులను తీసుకపోవటానికి వీల్ చైర్, స్ట్రెక్చర్ వంటి సాధనాలే కరువయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యలన్నిటిని సూపర్నెంట్, ఆర్ఎంఓ వారి దృష్టికి తీసుకెళ్లారని, ఇంకను పూర్తి సమస్యలను గుర్తించి ఆరోగ్య శాఖ మంత్రికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాషా, ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య, రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తస్లిమ్, లక్ష్మీదేవి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, బాల చెన్నయ్య, గంగన్న, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్, మునిరెడ్డి, రమ్య నాయుడు, షద్రక్ తదితరులు పాల్గొన్నారు.